


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




గురువారం 2 జూలై 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2

## శ్రీ వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో డాక్టర్స్ దినోత్సవం







భానుపురి/సూర్యాపేట ప్రతినిధి

వైద్యో నారాయణో హరి.. వైద్యుడు దైవంతో సమానం.. తల్లి జన్మనిస్తే డాక్టర్ పునర్జన్మనిస్తాడు ఎంతో పవిత్రమైన వైద్య వృత్తిలో ఉన్న డాక్టర్స్ ను జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ వాసవి సేవాసమితి గౌరవ సలహాదారులు గోపారపు రాజు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పలువురు డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమ ప్రవీణ్ లు మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన వృత్తిని ఎన్నుకొని ప్రజలను ఆరోగ్యంగా ఉంచడం కోసం కృషి చేస్తున్న వైద్యుల సేవలు మరువ లేనివని కొనియాడారు. 24 గంటలు వైద్య సేవలో ఉంటూ ప్రజల కొరకు డాక్టర్లు సేవలందిస్తున్నారని కొనియాడారు. సమాజంలో ఉన్న పేద ప్రజలకు డాక్టర్లు ఉచిత సేవలు సైతం అందించాలన్నారు. శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించబోవు ఉచిత మెడికల్ క్యాంపుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్లు ఊర రామమూర్తి, తోట కిరణ్ , దేవరశెట్టి దినేష్ , మీలా సందీప్, బంక వీరేంద్రనాథ్ , బంక స్నేహలత, డాక్టర్ సుధీర్ కుమార్ లు తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సమాజ సేవే లక్ష్యంగా జనవరి 25న సూర్యాపేట జిల్లా లో పురుడు పోసుకొని ,నూతన ప్రమాణ స్వీకారం చేసుకొని ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించుటకు మీ ముందుకు వస్తుందని తెలిపారు. సమాజసేవలో ఆసక్తి కలవారు శ్రీ వాసవి సేవా సమితిలో సభ్యులుగా చేరవచ్చు అన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాసమితి ఉపాధ్యక్షులు మిరియాల సుధాకర్ రాచకొండ శ్రీనివాస్ సహాయ కార్యదర్శిలు తప్పి అనిల్ కుమార్ , కర్నాటి కృష్ణ, బెలిదే శ్రీనివాసులు,దేవరశెట్టి ఉమారాణి, మిట్టపల్లి రమేష్, గుడిపాటి రమేష్, బెలిదే శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడిలో
## తేజస్ నంద్ లాల్ పవార్ సందడి

-చాక్ పీస్ పట్టి విద్యార్థులకు లెక్కలు నేర్పిన వైనం.

భానుపురి/ హుజూర్నగర్



చదువుతో పాటు క్రమశిక్షణపై విద్యార్థులకు దిశానిర్దేశం ఆయన జిల్లాకు బాస్.. నిత్యం ఫైళ్లు, సమీక్షలతో బిజీగా ఉంటారు. కానీ, ఒక్కసారిగా కలెక్టర్ తన హోదాను పక్కన పెట్టి లెక్కల మేస్టార్ అవతారమెత్తారు.
చేతిలో చాక్ పీస్ పట్టుకుని బ్లాక్ బోర్డుపై లెక్కలు వేస్తూ విద్యార్థులకు పాఠాలు బోధించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.బ్లాక్ బోర్డు వద్దకు వెళ్లి–పాఠశాలకు చేరుకున్న కలెక్టర్ నేరుగా తరగతి గదిలోకి వెళ్లారు. అక్కడ విద్యార్థినులతో కాసేపు ముచ్చటించారు. చదువు ఎలా సాగుతోంది? ఉపాధ్యాయులు సరిగ్గా వస్తున్నారా? అని ఆరా తీశారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు గణితంలో ఉన్న సందేహాలను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా బ్లాక్ బోర్డు దగ్గరకు వెళ్లి విద్యార్థులకు లెక్కలు బోధించారు. కష్టమైన సూత్రాలను సులభంగా ఎలా గుర్తుంచుకోవా లో వివరించారు. కలెక్టర్ స్వయంగా పాఠాలు చెబుతుంటే విద్యార్థులు ఆసక్తిగా విన్నారు. అనుమానాలు నివృత్తి. కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, విద్యార్థులు అడిగిన పలు సందేహాలను కలెక్టర్ ఓపిగ్గా నివృత్తి చేశారు. చదువుపై ఏకాగ్రత ఉంచాలి. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు అని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా బడికి రావాలని సూచించారు. అనంతరం పాఠశాల పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రధానోపాధ్యాయులతో చర్చించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారి డివిజనల్ అధికారి శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతీయ డాక్టర్స్ డే వేడుకలు



భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్యర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని మమత బ్లాక్ హాల్లో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులను ఘనంగా సన్మానించారు. పట్టణ అధ్యక్షులు బేలిదే శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్లను సన్మానించారు. సూర్యాపేట జిల్లా లో గల ఆర్యవైశ్యుల కొరకు హెల్త్ కార్డు రూపొందిస్తున్నట్లు తెలిపారు. పట్టణ అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు మాట్లాడుతూ పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొట్టమొదటిసారిగా వైద్యులను సన్మానించుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ రామమూర్తి మాట్లాడుతూ అర్యవైశ్యలు సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. సూర్యాపేటలోని అనేక దేవాలయాల నిర్వహణలో ఆర్యవైశ్యల పాత్ర విశేషమని అన్నారు. తన ఆసుపత్రిలో పేదలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తున్నావని. పేద ఆర్యవైశ్యలకు కూడా తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్లు ఊర రామ్యూర్తి యాదవ్, మీలా సందీప్, తోట కిరణ్, విజయమోహన్, బిక్కుమల్ల రాజేష్, బండారు సుమ, భరత్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభకమిటీ సభ్యులు బండారు రాజా, జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీ కాంత్, బిక్కుమల్ల కృష్ణ, ఉప్పల శ్రవణ్ కుమార్, రాచకొండ శ్రీనివాస్, నూనె సత్యనారాయణ, కోటేశ్వరరావు, మిట్టపల్లి రమేష్, డోగుపర్తి ప్రవీణ్, కుంచపర్తి రాజశేఖర్, గుండా వెంకన్న, కక్కరేణి ప్రసాద్, చల్లా సత్యనారాయణ, కందిబండ ఉమామహేశ్వరరావు, అంజయ్య, తోట లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ డాక్టర్స్ దినోత్సవం





భానుపురి/ వనపర్తి

బుధవారం రోజు డాక్టర్స్ డే సందర్భంగా వనపర్తి పట్టణంలోని పలువురు ప్రముఖ డాక్టర్లను శ్రీ వాసవి సేవా సమితి వనపర్తి జిల్లా మహిళా సంఘం, వనపర్తి పట్టణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పూరి సురేష్ శెట్టి మాట్లాడుతూ వైద్యులు ప్రత్యక్ష దైవమని అలాగే మీ ఆసుపత్రులలో మధ్యతరగతి కుటుంబ సభ్యులకు రాయితీ ఇవ్వవలసిందిగా కోరడం జరిగినది అందుకు ఆ డాక్టర్లు సానుకూలంగా స్పందించి శ్రీ వాసవి సేవా సమితి ద్వారా వచ్చే సభ్యులకు రాయితీ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భానూరు నాగేంద్రం, మల్యాల రాజ్ కుమార్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కొండూరు దివ్య నవీన్ ఇటుకూరు నవీన్ పట్టణ అధ్యక్షులు మారం గోవిందు గుప్త, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల బస్సులపై చర్యలు తీసుకోవాలి

భానుపురి /సూర్యాపేట టౌన్



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల బస్సులపై చర్యలు తీసుకోవాలనీ తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్ కోరారు .సూర్యాపేట జిల్లాలోని పలు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యొక్క పాఠశాలలో బస్సులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి నడవవలసి ఉన్న అవేమి లేకుండా తమ ఇష్టానుసారంగా నడిపిస్తున్నారనీ విమర్శించారు. అనుమతులు లేకుండా కనీస జాగ్రత్తలు తీసుకోకుండా నడుపుతున్న ప్రైవేట్ పాఠశాల బస్సుల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం స్థానిక ఆర్టీవోకు వినతి పత్రం సమర్పించారు.

# పెరిక కుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవము

భానుపురి /సూర్యాపేట టౌన్



జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షులు బందు శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో సంఘం కార్యవర్గ సభ్యులు, కుల సంఘ మిత్రులు కలిసి సూర్యాపేట పట్టణంలోని ప్రముఖ వైద్యులు డా. మిన్నా శివరామకృష్ణ డా. మిన్నా విజయలక్ష్మి , డా. దాచేపల్లి సుధీర్ , డా. ఊర రామ్మూర్తి ల ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి జాతీయ వైద్యుల దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బందు శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పగలు--రాత్రి అనే తేడా లేకుండా ప్రజల ప్రాణాలను కాపాడుతూ సమాజానికి అమూల్యమైన సేవలందిస్తున్న వైద్యులు నిజంగా కనిపించే దేవుళ్లని అన్నారు. తమ వ్యక్తిగత జీవితానికంటే రోగుల ఆరోగ్యానికే అధిక ప్రాధాన్యత ఇస్తూ సేవలందిస్తున్న ప్రతి వైద్యుడి సేవలు సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. వైద్యుల సేవలకు కృతజ్ఞతగా వారిని సన్మానించడం తమ బాధ్యత అని, సమాజ ఆరోగ్య పరిరక్షణ కోసం అంకితభావంతో సేవలందిస్తున్న వైద్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బందు వీరయ్య, బొలిశెట్టి మధు కుమార్ మాట్లాడుతూ, జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మా సంఘం తరఫున ఈ చిన్న సన్మానం ద్వారా వారి సేవలకు మా హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని అన్నారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



భానుపురి/ సూర్యాపేట టౌన్

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సూర్యాపేట లో వేదం పాలి క్లినిక్ వైద్యులు బంక వీరేంద్రనాథ్ స్నేహలతలను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవా సమితి అధ్యక్షులు బచ్చు పురుషోత్తం మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తికి ఉన్న ప్రాధాన్యతను, గుర్తు చేశారు పట్టణ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే వైద్యులు కృషి చేయాలని తెలిపారు., భవిష్యత్తులో వైద్య సేవలను పట్టణంలో విస్తృతపరచాలని అందుకు శ్రీ వాసవి సేవా సమితి పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించే హెల్త్ క్యాంపుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి గౌరవ సలహాదారులు గోపారపు రాజు ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు, కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్, సహాయ కార్యదర్శి కర్నాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# విశిష్ట సేవలకు వీడ్కోలు

-సూర్యాపేట టౌన్ మేజర్ న్యూస్

భానుపురి /సూర్యాపేట టౌన్



విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీతో సేవలందించిన అధికారులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మన్నెం సదాశివారెడ్డి ఫంక్షన్ హాల్లో పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాడిపల్లి మనోహర్ పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దాడిపల్లి మనోహర్ తన ఉద్యోగ జీవితమంతా అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ శాఖ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. పదవీ విరమణ అనేది ఉద్యోగ బాధ్యతలకే పరిమితమని, సమాజ సేవకు మాత్రం అంతం కాదని పేర్కొన్నారు.అనంతరం దాడిపల్లి మనోహర్ ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చ రాజేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు ఏఐఐఈఏ నిరంతరం పోరాడుతుంది




భానుపురి /సూర్యాపేట టౌన్

ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నిరంతరం పోరాడుతుందని ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సూర్యాపేట బ్రాంచి అధ్యక్షులు ఎల్, మోహన్ సింగ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్ ఎల్ఐసి కార్యాలయం వద్ద బుధవారం ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 76వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని యూనియన్ జెండాను ఎగురవేసి మాట్లాడారు. భీమా రంగాన్ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని యూనియన్ పోరాడుతుందని ఉద్యోగుల హక్కుల సాధనకు ఐక్యంగా ఉండి సమిష్టి పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. హక్కులను కాపాడుకునే దిశగా యూనియన్ రాజీలేని పోరాటాలు చేస్తుందని అనేక పోరాటాల ఫలితంగానే తమ హక్కులను సాధించుకున్నామని తెలిపారు. యూనియన్ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ఉద్యోగుల పక్షాన అనేక పోరాటాలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ పరిరక్షణకు, ఉద్యోగులకు సామాజిక భద్రత, పెన్షన్ సౌకర్యాలు, ఉద్యోగులకు వేతన సవరణ కు అనేక పోరాటాలు చేస్తుందని అన్నారు. ఉద్యోగుల హక్కుల సాధన విషయంలో అనేకమంది అసువులు బాశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏఐఐఈఏ కార్యదర్శి డి, ప్రభాకర్, నాయకులు కె, రామయ్య, బి, శంకర్, ఎం, సంజీవయ్య, జి, భిక్షం,వి, శివకుమార్, ఎం, రవీందర్, సందీప్, సువర్ణ, హరిశంకర్, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలను నిలబెట్టే మహోన్నత సేవకు నమనం

-డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు ఘన సన్మానం

భానుపురి /సూర్యాపేట టౌన్




ప్రాణాలను నిలబెట్టే మహోన్నత సేవ అందిస్తున్న వైద్యులు సమాజానికి నిజమైన ఆదర్శమని లయన్స్ క్లబ్ హాస్పిటల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, లయన్స్ క్లబ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు యాద కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 20వ వార్డు జమ్మిగడ్డలో డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ ఊర రామ్మూర్తి, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ జశ్వంత్, డాక్టర్ తోట కిరణ్, డాక్టర్ పెద్దిరెడ్డి మహేష్, డాక్టర్ అలేఖ్య, డాక్టర్ సుమలను శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదవ్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, వైద్యులు తమ కుటుంబాలను సైతం పక్కనపెట్టి ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం సేవలందిస్తున్నారని కొనియాడారు. వారి నిస్వార్థ సేవలను సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ చికురి కృష్ణ, ట్రెజరర్ మిర్యాల వెంకటేశ్వర్లు, వి.డి.జి.-2 గుడిపూడి వెంకటేశ్వరరావు, ఆర్‌సి తోట శ్యామ్, జెడ్‌సి మిర్యాల సుధాకర్,జిల్లా జాయింట్ సెక్రటరీ బండార్ రాజా, సర్వీస్ చైర్‌పర్సన్ కుమ్మరికుంట్ల లింగయ్య, బీటీపీ సభ్యుడు బైరు వెంకన్న గౌడ్, ఫస్ట్ ఆర్‌సి కొండ సంతోష్, లయన్ సభ్యుడు హరి, జాయింట్ సెక్రటరీ ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల సేవలు సమాజానికి అమూల్యం



భానుపురి /సూర్యాపేట టౌన్

ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు అత్యంత గొప్పవని, వారి నిస్వార్థ సేవలు సమాజానికి ఆదర్శమని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులను శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని కొనియాడారు. వారి సేవలు సమాజానికి ఎంతో విలువైనవని, ప్రతి ఒక్కరూ వైద్యుల పట్ల గౌరవ భావం కలిగి ఉండాలని అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవా స్ఫూర్తి మరింత మందికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

# నిరుపేదలకు మెరుగైన ఆరోగ్య ఉచిత సేవలు అందిస్తా

భానుపురి/ సూర్యాపేట టౌన్



నిరుపేదలకు మెరుగైన ఆరోగ్య సేవలు ఉచితంగా అందిస్తానని ప్రముఖ వైద్యులు 18 వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ ఊర రామమూర్తి తెలిపారు. బుధవారం డాక్టర్స్ కే సందర్భంగా శ్రీ వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవలో శ్రీ వాసవి సేవా సమితి సేవలు అభినందనీయం తెలిపారు. శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే మెడికల్ క్యాంపుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాసమితి గౌరవ సలహాదారులు గోపారపురాజు అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్ సహాయ కార్యదర్శి కర్నాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయండి

-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశం

భానుపురి/యాదాద్రి భువనగిరి



డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పనులను త్వరతిగతిన పూర్తి చేయాలని, నిర్మాణం పనులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పోచంపల్లి మండలంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఎన్ని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించారో, వాటిలో ఎన్ని పూర్తయ్యాయని , ఇంకా ఇండ్లు ఎన్ని వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు . అలాగే ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులు ఏమిటి, వాటి పూర్తి స్థితి ఎలా ఉందని అధికారులను ఆరా తీసి ప్రశ్నించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఇంటికి మౌళిక వసతులు పూర్తి చేయాలని, తాగునీటి సరఫరా, విద్యుత్, మరుగుదొడ్లు, వంటి సౌకర్యాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణ పనుల్లో జాప్యం, అలసత్వం ప్రదర్శించిన అధికారులపై జిల్లా కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు .పనులలో వేగం పెంచి, నిర్దేశిత గడువులో నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ కమీషనర్ అంజన్ రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.